క్లుప్తంగా

పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం



ఊట్కూరు: మండలంలోని చిన్నపొర్లలో రైతు వేదికలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం చేపట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అనిల్‌కుమార్‌రెడ్డి, కార్యదర్శి శివలీల, వ్యవసాయ సహాయాధికారి కల్పన, ఇర్షాద్ గ్రామస్తులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ భవనం ప్రారంభం

ధన్వాడ: కుర్వకులస్తుల కమ్యూనిటీ భవనాన్ని మంగళవారం ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ప్రారంభించారు. మండల కేంద్రంలోని కుర్వ వీధిలో ఏర్పాటుచేసిన నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతి కుర్వలస్తులకు గొర్రెలను అందించి వారి ఆర్థిక అభివృద్ధికోసం కృషి చేస్తుందన్నారు.

ప్రభుత్వ కళాశాల ఏర్పాటు చేయాలి



మరికల్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు ఎమ్మెల్యే చర్యలు తీసుకోవాలని స్వేరో సర్కిల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ అన్నారు. మండలంలోని ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ.. మండల కేంద్రంలో రెండు ఉన్నత పాఠశాలలు ఉన్నప్పటికీ ఇక్కడ జూనియర్ కళాశాల లేకపోవడంతో ఇతర పట్టణాలకు విద్యార్థులు వెళ్లి చదువుకోవడంతో అదనపు ఆర్థికభారం పడుతుందన్నారు. ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాలఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అశోక్, వెంకట్రాములు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులపై కేసులు నమోదు

మక్తల్: మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, జడ్చర్ల, మక్తల్ పోలీస్‌స్టేషన్‌లో రాష్ట్ర పీసీసీ రేవంత్‌రెడ్డి, ఏఐసీసీ, కార్యదర్శి సంపత్‌కుమార్, డాక్టర్ వంశీ చందర్‌రెడ్డి నాయకులపై కేసులునమోదు చేయడంతో తీవ్రంగా ఖండిస్తున్నామని పట్టణ అధ్యక్షుడు రవికుమార్ హెచ్చరించారు. మండలంలోని మంగళవారం విలేకరలతో మాట్లాడుతూ.. కొందరు పోలీసులు బీఆర్ఎస్ కనుసనల్లో నడుస్తున్నారని ఆరోపించారు. గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తలను ఇబ్బందులు పెడుతున్నారని, అక్రమంగా కేసులు పెట్టడం సరికాదన్నారు. కాంగ్రెస్ నాయకులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామన్నారు.

ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధిగా రవికూమార్



మాగనూర్: బీజేపీ ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధిగా మండలంలోని వర్కూర్ గ్రామానికి చెందిన శంకరోళ్ల రవికూమార్‌ను నియమించారు. ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆలెభాస్కర్ నియామక పత్రాన్ని అందజేశారు. రవికూమార్ మాట్లాడుతూ.. పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి అహర్నిశలు శ్రమిస్తూ తన వంతుకృషి చేస్తానని, నియోజకవర్గ సమస్యలపై పోరాడుతానని తెలిపారు. అనంతరం ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థినులకు పౌష్టికాహారం అందించాలి



అమరచింత: కేజీబీవీ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థినులకు ప్రతినిత్యం ప్రభుత్వ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీపీ డాక్టర్ చుక్క మాలతి, జెడ్పీటీసీ మార్క సరోజ అన్నారు. మండలంలోని కేజీబీవీ పాఠశాలను మంగళవారం మంగళవారం ఆకస్మికంగా సందర్శించి పాఠశాల పరిసరాలతో పాటు వంట గది, స్టాక్ రూంలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జ్యోతి, వైస్ఎంపీపీ బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నర్వలో అంబేద్కర్ కూడలిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు



పేటలో జాజాపూర్ జెడ్పీ స్కూల్‌లో



పేటలో జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డీఈఓ రవీందర్

ఊరూరా త్రివర్ణ జెండా రెపరెపలు

స్వాతంత్ర్య వేడుకలను మంగళవారం ఊరువాడ ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, కుల, విద్యార్థి సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యా సంస్థల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా దేశనాయకుల వేషధారణలతో విద్యార్థులు అలరించాయి. తెల్లవారుజామున ప్రభాతభేరీ నిర్వహించారు. పాఠశాలల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆయా కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, రాజకీయ, కుల, విద్యార్థి, నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



ఊట్కూరులో పశువైద్యశాల వద్ద జాతీయ పతాకాన్ని ఎగరవేస్తున్న అధికారులు



మాగనూర్ జెడ్పీఉన్నత పాఠశాలలో జెండాను ఎగరేస్తున్న హెచ్ఎం నర్సింహులు



మరికల్ ఎంపీడీఓ కార్యాలయంలో..



మక్తల్‌లో..



దామరగిద్దలో పీఏసీఎస్‌లో జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న నాయకులు



మక్తల్ తహసీల్దార్ కార్యాలయంలో..



కృష్ణా తహసీల్దార్ కార్యాలయంలో..



ధన్వాడ తహసీల్దార్ కార్యాలయంలో..



మద్దూరులోని బాష్యం విద్యార్థులు ప్రదర్శన



కోస్గిలో..

చిట్టెం నర్సిరెడ్డికి ఘన నివాళి



సీఎన్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

నారాయణపేట: దివంగత ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం సత్యనారాయణ చౌరస్తాలోని సీఎన్ఆర్ విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి పూలమాలవేసి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ ప్రాంత అభివృద్ధికోసం ఎమ్మెల్యేగా చిట్టెం నర్సిరెడ్డి తపించిన మహనీయులు ఆయన అన్నారు. అదేవిధంగా వెనకబడిన పేట, మక్తల్ ప్రాంతాల అభివృద్ధికోసం పాటుపడుతూ మవోయిస్టు మారణకాండకు బలైపోయిన ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి, కాంగ్రెస్ రాష్ట్రయువజన ఉపాధ్యక్షుడు చిట్టెం వెంకటేశ్వర్‌రెడ్డి ఆసువులు బాసిన వారి త్యాగాలను వృథకానివ్వమని డీసీసీ అధ్యక్షుడు వాకిటి శ్రీహరి, మాజీ డీసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్‌రెడ్డి అన్నారు. స్వర్గీయ చిట్టెం నర్సిరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కేంద్రంలో వారి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వెనుకబడిన ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఆయన ఎనలేన కృషి చేశరన్నారు. ఆయా కార్యక్రమాల్లో మార్కెట్ చైర్మన్ మొసటి జ్యోతి, గ్రంథాలయ చైర్మన్ రామకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ హరినారాయణ భట్టడ్, బీఆర్ఎస్ నాయకులు కన్న జగదీశ్, విజయ్‌సాగర్, సరాఫ్ వెంకట్రాములు, వెంకటపతి, హన్మంతు, సదాశివారెడ్డి పాల్గొన్నారు.

కృష్ణా: మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ చిట్టెం నర్సిరెడ్డి ఆశాయాలను కొనసాగిస్తామని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని టైరోడ్‌లోగల చిట్టెం నర్సిరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిట్టెం నర్సిరెడ్డి ఆశాయాలైన బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి తాము నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. అనంతరం సింగిల్ విండో డైరెక్టర్ విజయగౌడ్ ఆధ్వర్యంలో టైరోడ్డులో అన్నదానం నిర్వహించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విజప్ప గౌడ, ఎంపీపీ పూర్ణిమపాటీల్, మాజీ మార్కెట్ చైర్మన్ నర్సింహాగౌడ్, రాజేష్‌గౌడ్, యువజన నాయకుడు శివరాజ్‌పాటీల్, ఆంజనేయులు, మహిళా అధ్యక్షురాలు రాధిక, శివప్ప, శంక్రప్ప, వెంకణ్ణగౌడ, సర్పంచులు శివప్ప, మోనేష్, దేవేంద్రప్ప, నారాయణ, ఖాదర్, తిమ్మప్ప, మహాదేవ్ పాల్గొన్నారు.



కోస్గిలో నర్సిరెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

హరితహారం మొక్కలను సంరక్షించాలి



మొక్కలు నాటుతున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

అమరచింత: హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఎంపీపీ డాక్టర్ చుక్క మాలతి కోరారు. మండలంలోని కేజీబీవీ పాఠశాల ఆవరణంలో మంగళవారం మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం హరితహారం కోసం రూ.కోట్లు ఖర్చు చేస్తుందని, గ్రామాల్లో పచ్చదనం వెల్లివిరిసేందుకు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాల ఆవరణలోని ఖాళీ స్థలాల్లో విరివిగా మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మార్కస రోజ, ఎంపీడీఓ జ్యోతి, వైస్ ఎంపీపీ బాల్‌రెడ్డి, ఎంపీఓ నరసింహులు, ఏపీఓ బాలయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

గొర్రెలతో జీవనోపాధి



మరికల్: ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ గొర్రెలతో గొల్ల, కురుమ యాదవులకు మంచి జీవనోపాధి లభిస్తుందని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని చిత్తనూర్‌లో అర్హులైన లబ్ధిదారులకు మంగళవారం గొర్రెలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులకు పంపిణీ చేసిన గొర్రెలను అమ్ముకోకుండా వాటిని పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ సురేఖ, సర్పంచ్ అరుంధతి, రఘునాథ్‌రెడ్డి, రాజేష్, హన్మిరెడ్డి, రాజవర్ధన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

కోయిల్‌కొండ: రాంపూర్‌లో అధికారులు సమస్యలను పట్టించుకోవడంలేదని మంగళవారం గ్రామానికి వచ్చిన ఎంపీపీ శశికళతో యువకులు మొరపెట్టుకున్నారు. ప్రాథమికోన్నతపాఠశాలలో వసతులు లేక విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దీంతో ఆమె స్పందించి చర్యలు తీసుకుంటామన్నారు. సర్పంచ్ రాములు, ఎంపీటీసీ రవికిరణ్, కార్యదర్శి ప్రవీణ్ ఉన్నారు.

ప్రవహించే నీటిలో ఈత కొట్టొద్దు



అమరచింత: ప్రవహించే నీటిలో ఈత కొడుతూ ప్రాణాలు పోగొట్టుకోవద్దని జూరాల ఎడమ కాల్వ వద్ద అమరచింత పోలీసులు సందర్శకులకు అవగాహన కల్పించారు. ఈ మేరకు ఎస్ఐ జగన్మోహన్ మాట్లాడుతూ ఐజకు చెందిన మహబూబ్‌పాషా సోమవారం జూరాల ప్రధాన ఎడమ కాల్వలో స్నానం కోసం వెళ్లి నీటి ప్రవాహంలో కొట్టుకుపోయి మృతి చెందిన విషయాన్ని సందర్శకులు, యువకులకు తెలియచేశారు. జూరాల జలాశయం బ్యాక్ వాటర్‌లో, దిగువ నదిలోకి ఎవ్వరూ వెళ్లరాదని సూచించారు. ప్రవహించే నీటి వేగాన్ని గుర్తించ లేకపోతుండటంతో కాల్వలో పలువురు గల్లంతువుతున్నారని ఎస్ఐ తెలిపారు.

మండలం ఏర్పాటు చేయాలి

కోయిల్‌కొండ: ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి గార్లపహాడ్‌ను మండలంగా ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని కోకన్వీనర్ వెంకట్రామిరెడ్డి అన్నారు. మంగళవారం రిలేదీక్షలు కొనసాగించారు. రాజు నాయక్ తండా సర్పంచ్ రాజునాయక్, శ్రీహరిగౌడ్, దమయాపల్లి వెంకటేష్, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

మండల సాధనకోసం రేపుదీక్ష

నారాయణపేట రూరల్: కోటకొండ మండల సాధనకోసం చేస్తున్న దీక్షలు ఈ నెల 17వ తేదీకి వంద రోజులకు చేరనున్నాయి. దీంతో గురువారం జిల్లా కేంద్రంలోని శ్రీ వివేకానంద మున్సిపల్‌పార్క్ వద్ద మహాధర్నా చేపట్టాలని సాధన సమితి నాయకులు నిర్ణయించారు. ఈ మేరకు మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహిస్తూనే 98వ రోజు దీక్షలు చేపట్టారు. అనంతరం మహాధర్న వాల్‌పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు.. అర్హతలు కల్గిన కోటకొండను మండలంగా చేయాలని, వెంటనే ప్రభుత్వం జీఓ ఇచ్చే విధంగా ఎమ్మెల్యే కృషి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయలక్ష్మి, నాయకులు కెంచెశ్రీనివాస్, రాము, యాదగిరి, ప్రవీణ్, చెన్నప్ప, దస్తప్ప, వెంకట్రాములు, రవి, భీమేష్, నయిం, నారాయణ, నర్సింహులు, కాశప్ప పాల్గొన్నారు.



కోటకొండలో వాల్‌పోస్టర్ విడుదలచేస్తున్న నాయకులు

విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి



దాతలను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఆత్మకూర్: మండలంలోని తిప్డంపల్లికి చెందిన విద్యార్థులకు నగదుతోపాటు వెండి పతకాలను మంగళవారం అందజేశారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రతిభ కనబరిచే విద్యార్థులకు ప్రతి ఏడాది నగదు పురస్కారాలను అందజేస్తున్నామన్నారు. ప్రథమ స్థానంలో నిలిచిన మౌనికకు రూ.10వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన సింధుకు రూ.7,500, తృతీయ స్థానంలో నిలిచినభానుప్రకాష్‌కు రూ.5వేలు నగదును సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కంబలాపురం రాము అందించారు. నెల్లూరు వెంకట్‌రెడ్డి కుమారులు వెంకట్రామ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి వెండి పతకాలు, రూ.10 వేలు నగదును అందించారు. ఎంపీటీసీ సుచరిత, మాజీ ఎంపీటీసీ శీళ్ల బలరాం మెమెంటోలు, నగదును అందజేశారు. సర్పంచ్ కాతె బుచ్చన్న, హెచ్ఎం కొండాపురం బాలరాజు, చెర్మన్ నరసింహ పాల్గొన్నారు.